## పరకామణిలో దొంగలను
# వెనకుసుకొస్తున్న జగన్

(మొదటిపేజీ తరువాయి )

రెడ్డి విమర్శించారు. తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో మాట్లాడిన ఆయన.. పరకామణిలో దొంగతనం చేసిన వ్యక్తిని జగన్ వెనకేసుకొని రావడం బాధాకరమన్నారు. పరకామణి కేసులో ఎవర్ని రక్షించడానికి జగన్ ప్రయత్నిస్తున్నాడని రాం ప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. పరకామణి చిన్న చోరీ అంటున్న జగన్.. ఆ కేసు గురించి అంతలా ఎందుకు స్పందిస్తున్నారో చెప్పాలన్నారు. గతంలో జగన్ చేసిన పాపాలు నేటికి ఆ పార్టీని వెంటాడుతున్నాయని పేర్కొన్నారు. ఆ పాపాలు నుంచి బయటపడడానికి జగన్ ఆపసోపాలు పాడుతున్నారన్నారు. పరకామణి కేసులో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందన్నారు. తప్పు చేసిన ఎవర్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదన్నారు. పరకామణి కేసులో పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. ఎవరిని కాపాడడానికి జగన్ ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కేసులో ఫిర్యాదు దారుడు సీఐ సతీష్ కుమార్ ఎలా చనిపోయారు అనే దానిపై విచారణ సాగుతుందన్నారు. దీనిపై త్వరలో అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. ఇవాళ నెలకోసారి సొంత మీడియా ముందుకు వచ్చి మాట్లాడ్సిన పరిస్థితికి వచ్చారన్నారు. జీవితాంతం సీఎంగా ఉంటా నా పటం ఇంట్లో పెట్టుకోండని ప్రజలకు చెప్పిన జగన్.. ఇవాళ ప్రతిపక్ష హోదా కూడా ప్రజలు ఇవ్వలేదన్నారు. ఇలాంటి వ్యక్తి కూటమి ప్రభుత్వం చేస్తోన్న మంచి పనులను విమర్శించడం సిగ్గు చేటని మండిపడ్డారు.

**గంజాయి సరఫరా దారులను జగన్ వెనుకేసుకొని రావడం బాధకరం**

"కూటమి ప్రభుత్వంలో యువత భవిత కోసం ఈగల్ అనే టాస్క్ ఫోర్స్ వ్యవస్థను తీసుకొచ్చాం. జగన్ హయంలో పదేళ్ల చిన్న పిల్లోడు నుంచి ముసలి వారు వరకు డ్రగ్స్, గంజాయికి బానిసలయ్యారు. విశాఖపట్నానికి చెందిన గంజాయి సరఫరా దారుడు పులగాం కొండారెడ్డిని ఇవాళ జగన్ వెనకేసుకొని వస్తున్నాడు. కొండా రెడ్డి ఇంజినీరింగ్ విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి సరఫరా చేస్తుంటాడు. చిన్న పిల్లలకు డ్రగ్స్ సరఫరా చేసిన వాళ్లు కూడా జగన్ దృష్టిలో అమాయకులు. సొంత బాబాయిని చంపిన వ్యక్తులను జగన్ వెనుకేసుకొని వచ్చారు. గత వైసీపీ నాయకులు లిక్కర్, శాండ్, డ్రగ్స్, ల్యాండ్ మాఫియాకు పాల్పడ్డారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రౌడీ షీటర్లు, డ్రగ్స్ సరఫరా దారులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై ఉక్కుపాదం మోపుతోందన్నారు. లిక్కర్ స్కాంలో ముఖ్యపాత్ర జగన్మోహన్ రెడ్డిదని ఆరోపించారు. ఈ కేసులో రాజ్ కసిరెడ్డి, చెవిరెడ్డి లాంటి చాలా మంది అరెస్టయ్యారన్నారు. ఈ కేసులో ఎంతటి వారు ఉన్నా వదిలే ప్రసక్తే లేదన్నారు. బ్రాండ్ సీబీఎన్ నినాదంతో పరిశ్రమలు క్యూ కడుతున్నాయి

"జగన్ ఐదేళ్ల పాలనలో పరిశ్రమలు పారిపోయాయి. రాష్ట్రం బ్రాండ్ ఇమేజ్ పోయింది. బ్రాండ్ సీబీఎన్ నినాదంతో రాష్ట్రానికి ఇవాళ పెట్టుబడులు క్యూ కడుతున్నాయి. 2047 విజన్ లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. భారతదేశంతో పాటు ప్రపంచం మొత్తం ఇవాళ మన రాష్ట్రం వైపు చూస్తోంది. మొన్న విశాఖ సీఐఐ సదస్సే ఇందుకు మచ్చుతునక. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ పనితీరుతో పెట్టుబడుల పరంపర కొనసాగుతుంది. కర్నూల్ సిటీ డ్రోన్ సిటీగా అభివృద్ధి జరుగుతుంది. కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు



అవుతుంది. కడప స్టీల్ ప్లాంట్ కలలను సాకారం చేస్తున్నాం.. అతి త్వరలోనే నిర్మిస్తాం. కొప్పర్తి సెజ్ రూ.1000-1500 కోట్లతో ఆధునికరించాం. ఓర్వకల్లు సెజ్ లో రిలయన్స్ వారు పెట్టుబడులు పెట్టారు. వైసీపీ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ నాశనం చేస్తే.. కూటమి ప్రభుత్వం సరి చేస్తోంది. రాజకీయ ప్రమేయం లేకుండా విద్య వ్యవస్థలను సమూల మార్పులు తీసుకొస్తున్నాం. స్కూల్ యూనిఫాం నుంచి బ్యాగ్స్, భోజనం నాణ్యమైనవి ఇస్తున్నాం. జగన్ నిర్వాకంతో రాయలసీమలో చాలా మంది రైతులు నష్ట పోయారు. పోలవరం 70 శాతం పూర్తి చేశాం. అమరావతిలో ఇవాళ అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. అమరావతి బ్రాండ్ నిలబెట్టి ప్రపంచ స్థాయి నగరంగా కూటమి ప్రభుత్వం తీర్చిదిద్దుతోంది." సంక్షేమ ఫలాలు రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి కూటమి అందిస్తోందని గుర్తు చేశారు.

## ఖరీఫ్ సీజన్‌లో వరి కొనుగోళ్లలో
# కేంద్రం లక్ష్యాలను చేరుకుంటున్నాం

(మొదటిపేజీ తరువాయి )

ఖరీఫ్ 2025-26 %-% పాడి కొనుగోలు వివరాలు :

కొనుగోలైన పాడి: 17,37,517 మెట్రిక్ టన్నులు , రైతుల సంఖ్య: 2,69,315, కొనుగోలుకు విలువ: రూ. 4119.89 కోట్లు, సహాయపడిన రైతుల సంఖ్య: 2,52,515 నమోదైందన్నారు.

కస్టమ్ మిల్డ్ రైస్ - సీ.ఎం.ఆర్‌డెలివరీ :

రాష్ట్రం గత 15 రోజులలో 96,000 మెట్రిక్ టన్నుల 10% బ్రోకెన్ రైస్‌ను విజయవంతంగా అందించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అన్ని రైస్ మిల్స్ పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ మాత్రమే దేశంలో సమయానికి సీఎంఆర్ పంపిణీని పూర్తి చేసే రాష్ట్రంగా నిలిచినందుకు, కేంద్ర మంత్రి అభినందించారని తెలిపారు. 10% బ్రోకెన్ రైస్ సీఎంఆర్ పథకాన్ని అమలు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర మంత్రి అభినందనలు తెలిపారని మంత్రి పేర్కొన్నారు. నిరంతర సీఎంఆర్ డెలివరీకి నిల్వ స్థలాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్. సి. ఐ) నుండి అదనపు గోడౌన్లు ఏర్పాటు చేయడానికి కేంద్ర మంత్రి సుముఖత వ్యక్తం చేశారన్నారు.

రాగి మరియు గోధుమ పంపిణీ :

జనవరి 2026 నుండి ఆంధ్రప్రదేశ్‌కు గోధుమలు మరియు అదనపు రాగి కేటాయించేందుకు కేంద్ర మంత్రి సుముఖత వ్యక్తం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రం 2025 ఆగస్టు నుండి ఉత్తరాంధ్ర జిల్లాల్లో రాగి పంపిణీని ప్రారంభించిందని, మరియు ఈ రోజు 16,000 మెట్రిక్ టన్నులు రాగి పంపిణీ చేయబడిందని తెలిపారు. క్యూఆర్ కోడ్-ఆధారిత ట్రాకింగ్ సిస్టం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మధ్యాహ్న భోజన పథకం లో క్యూఆర్ కోడ్ ఆధారిత బ్యాగ్ ట్రాకింగ్ సిస్టమ్‌ను దేశంలో మొదటి సారి అమలు చేసిందని వెల్లడించారు. ఈ విజయవంతమైన ప్రణాళికను దృష్టిలో ఉంచుకొని, కేంద్ర ప్రభుత్వం జనవరి 2026 నుండి దేశవ్యాప్తంగా సీఎంఆర్ డెలివరీ కోసం ఈ పద్ధతిని ప్రారంభించేందుకు యోచిస్తోందని స్పష్టం చేశారు.

పాడి నిల్వ కోసం స్టీల్ సైలోలు నిర్మాణం:

రాష్ట్రంలో పాడి నిల్వ కోసం ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో స్టీల్ సైలోలు నిర్మించడానికి కేంద్రం అంగీకరించిందని వ్యాఖ్యానించారు.

ఈ సైలోలు నిల్వ నష్టం తగ్గించడంలో సహాయపడతాయని మరియు ధాన్య నాణ్యతను మెరుగుపరుస్తాయని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.





పీ.డి.ఎస్ వ్యవస్థకు గోడౌన్ నిర్మాణం:

పౌర సరఫరాల వ్యవస్థ (పి. డి. ఎస్) కింద రాష్ట్రంలో గోడౌన్‌ల నిర్మాణానికి కేంద్రం సహాయం అందించనుందని మనోహర్ తెలిపారు.

# హైదరాబాద్‌లో రోడ్డుకు ట్రంప్ పేరు...
# బండి సంజయ్ రియాక్షన్

(మొదటిపేజీ తరువాయి )

**- అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం పక్కన ఉన్న కీలక రహదారికి "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా నామకరణం**

**- హైదరాబాద్ పేరును భాగ్యనగరంగా మార్చాలన్న బండి సంజయ్**

**ట్రెండింగ్ లో ఉన్న వారి పేర్లు పెడుతున్నారని విమర్శ**

**హైదరాబాద్, డిసెంబర్ 8 (అక్షర కృష్ణ)**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఓ ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని సంచలన ప్రతిపాదన చేశారు. సోమవారం జరిగిన "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్"కు ప్రపంచవ్యాప్త గుర్తింపు తీసుకురావడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నగరంలోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం పక్కన ఉన్న కీలక రహదారికి "డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ"గా నామకరణం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. హైదరాబాద్‌ను టెక్ హబ్‌గా నిలపడంలో కీలకపాత్ర పోషించిన అంతర్జాతీయ సంస్థలు, వ్యాపారవేత్తలను గౌరవించేందుకు ప్రభుత్వం మరికొన్ని పేర్లను కూడా పరిశీలిస్తోంది. ఇందులో భాగంగా ఓ ప్రధాన మార్గానికి 'గూగుల్ స్ట్రీట్' అని, మరికొన్నింటికి 'మైక్రోసాఫ్ట్ రోడ్', 'విప్రో జంక్షన్' అని పేర్లు పెట్టే యోచనలో ఉంది. ఇప్పటికే రావిర్యాల వద్ద నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డును కలుపుతున్న 100 మీటర్ల గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు పద్మభూషణ్ రతన్ టాటా పేరు పెట్టాలని నిర్ణయించగా, అక్కడి ఇంటర్‌ఛేంజ్‌కు 'టాటా ఇంటర్‌ఛేంజ్' అని నామకరణం చేశారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన వ్యక్తులు, సంస్థల పేర్లను రోడ్లకు పెట్టడం వల్ల వారికి గౌరవం ఇచ్చినట్లు అవుతుందని, అదే సమయంలో నగరానికి అంతర్జాతీయంగా మరింత గుర్తింపు లభిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అయితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. పేర్లు మార్చాలనే ఆసక్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే, ముందుగా హైదరాబాద్ పేరును 'భాగ్యనగర్'గా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. "ట్రెండింగ్‌లో ఉన్నవారి పేర్లను రేవంత్ రెడ్డి పెడుతున్నారు" అని ఎక్స్ వేదికగా విమర్శించారు. నిజమైన ప్రజా సమస్యలపై మహాధర్నాతో పోరాడుతున్న ఏకైక పార్టీ బీజేపీ అని ఆయన పేర్కొన్నారు. ఈ పేర్ల మార్పు ప్రతిపాదన ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

## మాత సేవా సంస్థకు కె ఎస్ ఆర్ నేతాజీ మిత్రమండలి ఎల్ఈడి టీవీ బహుకరణ






**యడ్లపాడు డిసెంబర్ 8 (అక్షర కృష్ణ)**

మండలం లోని చెంఘిస్ ఖాన్ పేట గ్రామంలో ఉన్న మాత సేవా సంస్థ నకు కె ఎస్ ఆర్ నేతాజీ మిత్రమండలి శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ చేతుల మీదగా ఎల్ఈడి టీవీని బహుకరించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ తోటి వారికి సహాయం చేయడం అనే ఆలోచన కలగటమే చాలాసంతోషించదగ్గ విషయమని అన్నారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో ఎంత సంపాదించాం, ఎన్ని బిల్డింగులు కట్టాం, ఎంత ఆస్తులు కూడా పెట్టాం అనేటువంటి పరిస్థితిలో ఉన్నాం. మరి ఇటువంటి పరిస్థితుల్లో కూడా తనకుఉన్నదాంట్లోనే సాటివారికి సహాయపడాలని మాత సేవా సంస్థను స్థాపించి ఈ గ్రామంలోఉన్నటువంటి పేదలు, అవసరం ఉన్నటువంటి వారి అందరికీ ఈ సంస్థ ద్వారా ఉదయం సాయంత్రం ఆహారం అందించడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ విషయంలో కటకంశెట్టి శివరామకృష్ణ ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. వారు భవిష్యత్ లో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి భగవంతుడు వారికి ఆశీస్సులు అందించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. అలాగే ఇటువంటి సేవా సంస్థల అవసరాలు తెలుసుకుని వారికి సహాయం చేసే మంచిగుణవంతులు మరి కొందరు ఉంటారు. అలాంటి వ్యక్తి కొమ్మాలపాటి శ్రీనివాసరావు, వారి మిత్రబృందం విద్యా వైద్య రంగానికిపర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిచ్చే కొమ్మాలపాటి శ్రీనివాసరావు కే ఎస్ ర్ నేతాజీమిత్రమండలి ని స్థాపించి నిరుపేదలకు, విద్యార్థులకు ఎనలేనిసేవలందిస్తున్నారని అన్నారు. శ్రీనివాస రావు మొదటి నుండి కూడా వ్యాపారం కన్నా సేవ అంటేనే ఎక్కువ ఇష్టం ఎవరికీ ఏ ఇబ్బంది వచ్చినా వారిని ఆదుకొని వారి ఎదుగుదలను చూసి సంతోషించే వ్యక్తి శ్రీనివాసరావు అని అన్నారు. తనకున్న దాంట్లో కొంత సేవ కోసం ఖర్చు చేయాలని అందులో భాగంగా విద్యార్థులు వారి ఉన్నత విద్య కొరకు స్కాలర్షిప్లు ఇవ్వడం, ల్యాప్టాప్లు ఇవ్వడం ఇలా వారి అవసరాలు తెలుసుకొని వారికి సహాయపడే గొప్ప గుణమున్న మనిషి ఆయన అని అన్నారు. అలాంటి వ్యక్తి వారి మిత్ర బృందం ఈరోజు ఈ ఆశ్రమానికి ఇక్కడ ఉంటున్న ప్రజల వినోదం కోసం సుమారు 50 వేల రూపాయల విలువచేసే ఎల్ఈడి టీవీ బహుకరించటం చాలాసంతోషించదగ్గ విషయం అని అన్నారు. వారిపైన వారి మిత్ర బృందం పైన భగవంతుని ఆశీస్సులుఎల్లప్పుడూ ఉండాలని మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని నేను కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇనాదుల ఆంజనేయులు, మిర్చి యార్డు మాజీ డైరెక్టర్ మన్నవ వెంకటేశ్వర్లు,యలమంచిలి వేణు, ధూళిపాళ్ల నాగేశ్వరరావు , పిట్టల నారాయణ, తులం సుబ్బారావు, శనగల శివయ్య తదితరులున్నారు

# ఆశాజనకంగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధి రేటు






**(మొదటిపేజీ తరువాయి )**- తలసరి ఆదాయంలో కూడా ఈ వ్యత్యాసం స్పష్టంగా కనిపించింది. 2014-2019 మధ్య 13.21 శాతం పెరగ్గా... 2019-24 మధ్య 9.8 శాతం మాత్రమే పెరిగింది.

- 2024-25 ఆర్థిక సంవత్సరంలో 11.89 శాతం మేర తలసరి ఆదాయంలో పెరుగుదల నమోదైంది.
- రాష్ట్రంలో తలసరి ఆదాయం 2018-19లో రూ.1,54,031 ఉండగా, 2023-24 నాటికి రూ.2,37,951కి మాత్రమే పెరిగింది. 2024-25 కల్లా ఇది రూ.2,66,240కి తీసుకువచ్చాం. ఇదే సమయంలో జాతీయ తలసరి ఆదాయం రూ.2,05,324గా ఉంది.
- 2014-19 మధ్య నమోదైన 13.49 శాతం వృద్ధి రేటు కొనసాగితే... స్వర్ణాంధ్ర-2047 లక్ష్యం నాటికి రూ.292 లక్షల కోట్ల జీఎస్డీపీ, రూ.49 లక్షల తలసరి ఆదాయం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయి.
- అదే 15 శాతం వృద్ధి నమోదైతే 25 రెట్లకు జీఎస్డీపీ పెరిగి రూ.396 లక్షల కోట్ల విలువకు చేరుకుంటుంది. తలసరి ఆదాయం కూడా రూ.66 లక్షలు అవుతుందని అంచనా.

2025-26 తొలి అర్థ సంవత్సరం ఫలితాలు :

- ప్రస్తుత ధరల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ సంవత్సరం రాష్ట్ర జీఎస్డీపీ రూ.7,58,270 కోట్లు కాగా... జీవీఏ విలువ మొదటి రూ.7,03,767 కోట్లుగా ఉంది.
- వ్యవసాయ రంగంలో 10.26 శాతం వృద్ధితో రూ.2,07,073 కోట్లుగా నమోదన జీవీఏ.
- పరిశ్రమల రంగంలో 12.05 శాతం వృద్ధితో రూ.1,79,299 కోట్లుగా నమోదన జీవీఏ.
- సేవల రంగంలో 11 శాతం వృద్ధితో రూ.3,17,396 కోట్లుగా నమోదన జీవీఏ.
- గత ఏడాది ఇదే కాలానికి జీఎస్డీపీ 9.89 ఉండగా, అది ఇప్పుడు 10.91 శాతానికి పెరిగింది. మరోవైపు ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 6 నెలలు జాతీయ జీడీపీ 8.8 శాతం నమోదైంది.
- ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం లక్ష్యంలో తొలి రెండు త్రైమాసికాలు కలిపి 41 శాతం జీఎస్డీపీ లక్ష్యాన్ని చేరుకున్నాం.
- 2025-26 ఆర్థిక సంవత్సరం లక్ష్యం:
- రానున్న రెండు త్రైమాసికాలు కలిపి జీవీఏ రూ.10,09,033 కోట్లు... జీఎస్డీపీ రూ.11,07,434 కోట్లు సాధనే లక్ష్యం.
- 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీవీఏ రూ.17,12,800 కోట్లు... జీఎస్డీపీ రూ.18,65,704 కోట్లు... మొత్తంగా 17.11 శాతం వృద్ధి సాధించాలనేది లక్ష్యం.
- ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 6 నెలల కాలంలో సాధించిన జీఎస్డీపీ 44.64 శాతం, రూ.7,58,270 కోట్లు.
- ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 6 నెలల కాలంలో సాధించిన జీవీఏ 41.09 శాతం, రూ.7,03,767 కోట్లు.
- వ్యవసాయ రంగంలో 16.47 శాతం వృద్ధితో రూ.6,02,728 కోట్ల జీవీఏ లక్ష్యం... సాధించింది 34.36 శాతం... విలువ రూ.2,07,073 కోట్లు.
- పరిశ్రమల రంగంలో 17.32 శాతం వృద్ధితో రూ.3,99,358 కోట్ల జీవీఏ లక్ష్యం... సాధించింది 44.90 శాతం... విలువ రూ.1,79,299 కోట్లు.
- సేవల రంగంలో 16.12 శాతం వృద్ధితో రూ.7,10,714 కోట్ల జీవీఏ లక్ష్యం. సాధించింది 44.66 శాతం... విలువ రూ.3,17,396 కోట్లు.

# వినియోగదార్ల రక్షణ కోసం
# ఏపీ రెరా పనిచేస్తుంది

ఏపీ రెరా నూతన పాలకవర్గం ఏర్పడిన గత రెండు నెలల్లో 214 ప్రాజెక్టులు, 27 మార్కెటింగ్ ఏజెన్సీల ఎజెంట్స్ రిజిస్టర్ జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 500 చదరపు మీటర్లు , 8 యూనిట్స్ కి మించి ఉన్న అపార్ట్మెంట్స్ మరియు అన్ని లేఅవుట్ ప్రాజెక్టు లు నూరు శాతం రెరా లో కచ్చితంగా నమోదు చేసుకోవాలన్నారు. నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం అవసరమైన పత్రాలు వివరాలు అందించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి చేసిన ప్రాజెక్టులు క్లోజర్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే 115 ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేయటం జరిగిందన్నారు. ప్రాజెక్టుల పురోగతి ప్రతి మూడు నెలలకు ఒకసారి సమర్పిచాలన్నారు. ఇప్పటివరకు రెరాలో నమోదు కాని ప్రాజెక్టులకు, దరఖాస్తులు షార్ట్ ఫాల్స్ ఉన్న వారికి, నిర్దేశిత కాల పరిమితిలో పూర్తి చేయని ప్రాజెక్టులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. స్థిరాస్తి వ్యాపారులపై వినియోగదారులు ఇచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం జరుగుతుందని, వారానికి రెండుసార్లు గురువారం, శుక్రవారం బెంచి నిర్వహించి సమస్యల పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికీ 285 ఫిర్యాదులపై ఆర్డర్స్ జారీ చేయడం జరిగిందన్నారు. రెరాలో ప్రాజెక్టుల నమోదుకు, ఫిర్యాదులు అందించేందుకు అవసరమైన సహకారం కోసం ప్రత్యేకంగా రేరా కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని చెప్పారు. సమావేశంలో ఏపీ రెరా సభ్యులు ఏ. జగన్నాధ రావు, ఎం. వెంకటరత్నం, డి. శ్రీనివాసరావు, యు.ఎస్.ఎల్.ఎన్ కామేశ్వరరావు, జె కులదీప్ పాల్గొన్నారు.

# రూ.5 వేలు చెల్లిస్తే సైకిల్
## దరఖాస్తు చేసుకోండి...

- "స్వచ్ఛాంధ్ర", "స్వర్ణాంధ్ర" పథకం ద్వారా తొలివిడతలో 5 వేల ఇ-సైకిళ్లులి
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

**అమరావతి, డిసెంబర్ 8 (అక్షర కృష్ణ) ::** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణతో పాటుగా ప్రజల ఆరోగ్యం కోసం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో "స్వచ్ఛాంధ్ర", "స్వర్ణాంధ్ర" పథకాల క్రింద 5వేల ఇ-సైకిళ్లను మొదటి విడతగా అందుబాటులోకి తెస్తున్నారు. సైకిళ్ల ధర రూ.23,999 కాగా, రూ.5,000 ముందుగా చెల్లించగానే మిగతా మొత్తం బ్యాంక్ లోన్ ద్వారా సులభంగా చెల్లించవచ్చు. సైకిల్ ఉపయోగించడం ద్వారా పెట్రోల్ ఖర్చు తగ్గిపోతుంది. శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది మరియు వాయు, శబ్ద కాలుష్యం కూడా తగ్గుతుంది. లబ్ధిదారుల ఎంపిక , పంపిణీ విధానం - ఈ సైకిళ్ల(%ూా%) కోసం దరఖాస్తులు స్థానిక గ్రామ, వార్డు సచివాలయాల్లో స్వీకరిస్తారు. అబ్బాయిలు, అమ్మాయిల కోసం వేర్వేరు సైకిళ్లు అందుబాటులో ఉంటాయి. ముఖ్యమంత్రి జనవరిలో కుప్పంలో పర్యటిస్తుండగా లబ్ధిదారులకు ప్రత్యక్షంగా సైకిళ్లు అందజేయాలని భావిస్తున్నారు. ఈ-సైకిళ్లు 40 కిలో మీటర్ల దూరాన్ని ఒక యూనిట్ విద్యుత్‌తో సులభంగా ప్రయాణించగలవు. అదనంగా, కుప్పం ప్రాంతంలో నారావారిపల్లెలో సోలార్ ప్యానల్స్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రోత్సహిస్తున్నట్లు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

## ఉచిత వికలాంగుల చైర్స్ కొరకు దరఖాస్తు చేసుకోండి నాగవరపు హనుమంత ప్రసాద్



**నరసరావుపేట డిసెంబర్ 8 (అక్షర కృష్ణ)**
కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి 4 పథకంలో భాగంగా డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు మరియు చదలవాడ మోహన్ రావు ధనలక్ష్మి మరియు నాగవరపు వీరాంజనేయులు జ్ఞాపకార్థం ఉచిత వీల్ చైర్ లు అర్హత గల వికలాంగులకు పంపిణీ కార్యక్రమం చేస్తున్నామని సోమవారం ఒక ప్రకటన ద్వారా హనుమంత ప్రసాద్ తెలిపారు. అర్హులు ఎవరైనా సరే ఈ కింది నెంబర్ కి సంప్రదించండిబి

**కావలసిన డాక్యుమెంట్స్:** ఆధార్ కార్డ్,సదరం సర్టిఫికెట్ అందజేయాలని ఆయన కోరారు.

వివరాలకు సంప్రదించండి సంప్రదించండి మా ఫోన్ నెంబర్ 9246453134

అడ్రస్ కోట సెంటర్ ఎస్బిఐ బజార్ బ్రాంచ్ పక్కన బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురు నరసరావుపేట పల్నాడు జిల్లా.

## నరసరావుపేటలో హెరిటేజ్ మిల్క్ ప్రొడక్ట్స్ నూతన ఔట్‌లెట్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు




**నరసరావుపేట డిసెంబర్ 08 (అక్షర కృష్ణ)**
నరసరావుపేట పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డులో హెరిటేజ్ ఫ్రెష్ మిల్క్ & మిల్క్ ప్రొడక్ట్స్ నూతన వ్యాపార కేంద్రం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు హాజరై, రిబ్బన్ కట్ చేసి ఔట్‌లెట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెరిటేజ్ వంటి ప్రముఖ సంస్థలు నరసరావుపేటలో కొత్త బ్రాంచ్‌లు ప్రారంభించడం పట్టణ ప్రజలకు నాణ్యమైన పాల ఉత్పత్తులు సులభంగా అందేలా చేస్తుందని, ఇది స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా పెంచుతుందని పేర్కొన్నారు. ప్రారంభోత్సవంలో హెరిటేజ్ సంస్థ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొత్త ఔట్‌లెట్ ప్రారంభం సందర్భంగా హెరిటేజ్ తరపున ఆకర్షణీయమైన ఆఫర్లు, డిస్కౌంట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ ముక్త్ భారత్ బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ జోజమ్మ



**నరసరావుపేట డిసెంబర్ 8 (అక్షర కృష్ణ)**
బాల్య వివాహ ముక్త్ భారత్ బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ అవగాహన కార్యక్రమం మున్సిపాలిటీ లాల్ బహుదూర్ మున్సిపాలిటీ హై స్కూల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రకాష్ నగర్ సెక్టార్ సూపర్వైజర్ జోజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వలన కలుగు నష్టాలు, మరి అప్పుడు ఏం చేయాలి జీవన నైపుణ్యాలు, మానసిక వికాసం పై 7 8 9వ తరగతి బుల్లెట్ పాయింట్స్ విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. సెల్ ఫోను ఉపయోగకరంగా ఉపయోగించే విధంగా చూసుకొని, చెడు వీడియోల పై శ్రద్ధ తగ్గించాలని, భారత్ దేశపు బావి భవిత పౌరులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సాంబయ్య, అంగనవాడి వర్కర్ శ్రీలక్ష్మి, కమురున్, గోవిందమ్మ, ఈశ్వరి దేవి, సిలార్ బి పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ సంతోష్



**నరసరావుపేట డిసెంబర్ 8 (అక్షర కృష్ణ)**
ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 134 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని అడిషనల్ ఎస్పీ సూచించారు. నరసరావుపేట టౌన్ అరండల్ పేట నివాసి అయిన ఫిర్యాది టిఫిన్ బండి నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నట్లు, కొన్ని నెలల క్రితం ఫిర్యాది తమ్ముడు (బాబాయి కొడుకు) ఫిర్యాదుతో మంచి సత్సంబంధాలు, రాకపోకలు ఉండటంతో గతంలో ఫిర్యాది వద్ద ఉన్న కొన్ని బంగారు ఆభరణాలు(72 గ్రాములు) బ్యాంకులో పెట్టి కొంత డబ్బు అప్పుగా తీసుకుని కొన్ని నెలల తర్వాత అప్పుగా తీసుకున్న డబ్బులు చెల్లించి బంగారు ఆభరణాలు తిరిగి ఇచ్చినట్లు, ఇది గమనించిన ఫిర్యాది తమ్ముడు ఆయన భార్య ఇద్దరు ఒకరోజు ఫిర్యాది ఇంటికి వచ్చి మేము ఒక స్థలాన్ని కొనుగోలు చేయాలని అనుకుంటున్నాము. అది చాలా తక్కువ రేటుకు వస్తుంది. అక్కడ ఇల్లు కట్టుకుంటాము. కొంత డబ్బు తక్కువగా ఉంది కనుక ఫిర్యాది వద్ద ఉన్న బంగారం ఆభరణాలు ఇస్తే అవి తాకట్టు పెట్టి,డబ్బులు తీసుకొని స్థలాన్ని కొనుగోలు చేస్తాము. కొన్ని నెలల్లోనే తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు విడిపించి అప్పగిస్తామని నమ్మించినట్లు, దానికి గాను ఫిర్యాది మరియు ఫిర్యాది భర్త సరే అని ఒప్పుకొని ఎలాంటి కాగితాలు వ్రాసుకోకుండా కేవలం నోటి మాటలు నమ్మి వారి వద్ద ఉన్న బంగారు ఆభరణాలు (72 గ్రాముల బంగారం) వారికి అప్పగించినట్లు, ఆభరణాల విలువ ఇప్పటి మార్కెట్ రేటు ప్రకారం సుమారు పది లక్షల రూపాయలు ఉంటుందని, అదే ఫిర్యాది జీవనానికి ఆధారమని, ఫిర్యాది దగ్గర బంగారు వస్తువులు తీసుకున్న తర్వాత నుండి వారికి ఫోన్లు చేస్తే స్విచ్ ఆఫ్ వస్తున్నట్లు,కాగా వారు నరసరావుపేట లోని ప్రకాష్ నగర్ లో అద్దెకు ఉండే నివాసాలకు వెళ్లి విచారించగా వారు మకాం మార్చి వెళ్లిపోయినట్లు గా తెలుసుకున్నట్లు, ఎటు వెళ్లినారో ఇప్పటివరకు తెలియనందున వారి గురించి విచారించి తనకు న్యాయం చేయవలసిందిగా శ్రీ అడిషనల్ ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.

## కదిరి డివిజనల్ రెవిన్యూ కార్యాలయం ముందు RCPI ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి RDO కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది





**కదిరి డిసెంబర్ 8 (అక్షర కృష్ణ)**
నాయకులు గుజ్జల శేఖర్.సుగుణమ్మ. అరుణ్ మాట్లాడుతూ కదిరి పట్టణంలో కదిరి లక్ష్మీనరసింహస్వామికి గుడికి సంబంధించిన గోవులు విచ్చలవిడిగా సంచరిస్తూ అడ్డం వచ్చిన వారిపై దాడి చేస్తూ అందరికీ ఇబ్బందికరంగా మారాయి ఒక గోవు రెండు రోజుల క్రితం ఒక వ్యక్తిని పొడిచి చంపడం జరిగింది కనుక గుడికి.సంబంధించినటువంటి గోవులన్నీ గోశాలకు తరలించాలి కదిరి మున్సిపాలిటీ పరిధిలో విలువైన భూములన్నీ కబ్జా కి గురవుతున్నాయి దేవర చెరువు దగ్గర ఉన్నటువంటి గుడ్డి వీరన్న విగ్రహాన్ని ధ్వంసం చేసి స్థలాన్ని కబ్జా చేయడం జరిగింది అక్కడ గుడ్డి వీరన్న కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేసి గుడి వీరన్న పేరు మీద ఒక నేషనల్ పార్క్ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అలాగే పొట్టి కోటాలు దగ్గర ఉన్నటువంటి స్మశాన వాటిక పూర్తిగా కబ్జాబ్ గురైంది కదిరి పట్టణంలో స్మశాన వాటిక లేక ఇబ్బంది పడుతుంటే స్మశాన వాటికను కబ్జా చేస్తున్నారు కదిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయి ఎక్కడ చూసినా హోటల్స్ దగ్గర గొడవలు జరుగుతున్నాయి కొంతమంది యువకులు వీలింగులు కొడుతూ ప్రజలను భయభ్రాంతి గురి చేస్తున్నారు కదిరి పట్టణానికి ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మరియు సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఆర్ సి పి ఐ వాటి అనుబంధ సంఘ నాయకులు శ్రీ సత్య సాయి జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు స్వప్న మరియు గంగాద్రి. సరోజ.గంగులమ్మ. పెద్దింటి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలి-జిల్లా ఎస్పీ శ్రీ కె.వి మహేశ్వర రెడ్డి

### పోలీసు ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమానికి 62 వినతలు.

**శ్రీకాకుళం: డిసెంబరు 08 . (అక్షర కృష్ణ)**
ప్రజా పిర్యాదులు స్వీకరణ, పరిష్కారం కార్యక్రమంలో (పబ్లిక్ గ్రీవెన్స్) లో స్వీకరించే ప్రజా ఫిర్యాదులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలి అని, నిర్లక్ష్యం వహించకుండా, త్వరితగతిన ఆయా ఫిర్యాదులపై విచారణ జరిపి అర్జీదారులు సంతృప్తి పొందేలా పూర్తి స్థాయిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి 62 మంది ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి,ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని



భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ కాల్ (జూమ్ కాన్ఫరెన్స్) ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు.ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా వృద్ధులు వికలాంగుల అర్జీ దారులు తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదిక పంపించాలని ఎస్పి అధికారులు ఆదేశించారు. పిర్యాదులు వివరాలు మొత్తం 62 స్వీకరించగా అందులో కుటుంబ సమస్యలు, తగాదాలు, మోసపూరితమైనవి, ఆస్తి తగాదాలు,సివిల్, ఇతరత్రా అంశాలపై అర్జీలు స్వీకరించారు.

## గుడ్డిపద్ర కోలాటబృందం ఆధ్వర్యంలో సున్నాపురం వాస్తవ్యులు. ధనుంజయ రెడ్డికి ఘనంగా సన్మానం

**ఇచ్ఛాపురం : డిసెంబర్ 8 (అక్షర కృష్ణ)**
శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం టి బరంపురం గ్రామానికి చెందిన జానపద, సంగీత కళాకారుడు తిప్పన.ధనుంజయ రెడ్డి గత కొంతకాలం ఒడిశా గుడ్డి భద్ర గ్రామంలో శ్రీ దుర్గా పాండురంగ స్వామి జానపద కోలాట బృందానికి శిక్షణ ఇచ్చి అనేక ప్రదర్శనలు చేయించి, బృందానికి మంచి పేరు ప్రఖ్యాతలు ఇచ్చినటువంటి గురువుగా గ్రామస్తులు మరియు కోలాటం మరియు కోలాట బృందం సభ్యులు పంక్తి వనభోజన సమారాధన కార్యక్రమం ఒడిశా సున్నాపురంలో ఏర్పాటు చేసి అతిధులను ఆహ్వానించి, ధనంజయ రెడ్డి భాగ్యలక్ష్మి దంపతులకు గౌరవంగా ఘన సత్కారం చేశారు, ఈ కార్యక్రమంలో పాత్రపురం బ్లాక్ యాక్టీవ్ చైర్మన్ ఎదురు.మోహన్ రావు రెడ్డి, ఇచ్ఛాపురం ఎంపీపీ బోర.పుష్ప, గ్రామ సర్పంచ్ ఎర్ర.గోపాల్ శెట్టి, టీ బరంపురం సర్పంచ్ కారంగి.త్రినాథ్ రెడ్డి , శ్రీ మహతి సాంస్కృతిక కళాసేవా సంస్థ గౌరవ అధ్యక్షులు గోనప.లక్ష్మణమూర్తి, అధ్యక్షులు రంగాల.జానకి రామ్ రెడ్డి, ప్రచార కార్యదర్శి



చలపరాయి.వినోద్ కుమార్, సలహాదారులు బోరా.రామారావు రెడ్డి, దోట్ల.వెంకటేశం, మార్పు.నారాయణరావు, పొందల.శ్రీనివాస్, లావణ్యరెడ్డి, పంది.రఘుమని, గుజ్జు.శేఖర్, కొంణతాల.పరశురాం, రంగాల.చంద్రయ్య, బోర.కృష్ణారావు, కోన.దుదుష్టి, దూపన.నూకరాజు, ధూపాన.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక క్రీడా వేడుకల ముగింపు సంబరాలు : జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్



**ఇచ్ఛాపురం : డిసెంబర్ 8 (అక్షర కృష్ణ)**
శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మున్సిపాలిటీ జ్ఞాన భారతి పాఠశాల సెక్రెటరీ సీఈవో జోహార్ ఖాన్ అధ్యక్షతన పాఠశాల ఆవరణలో వార్షిక క్రీడా వేడుకల ముగింపు సంబరాలు జరిగాయి. గత వారం రోజులు పాటు పాఠశాల విద్యార్థులకు వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించారు. ముగింపు వేడుక సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి కె అప్పారావు చేతులమీదుగా విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కె అప్పారావు మాట్లాడుతూ తరగతి గదులలో విద్యకే ప్రాధాన్యమిస్తున్న నేటి పరిస్థితుల్లో విద్యార్థులకు వారం రోజులపాటు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల మానసిక శారీరక దృఢత్వానికి, ముఖ్యంగా భావోద్వేగాల నియంత్రణకు క్రీడలు ఎంతో ఉపయోగంగా ఉంటాయని పేర్కొన్నారు. క్రీడలు బాలికలకు ఎంత ఉపయోగమో సైన్స్ బోధించే ఉపాధ్యాయులు వారికి వివరించాలని సూచించారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలలో కాకుండా, పాఠశాల మైదానాల్లో ఎక్కువ సమయాన్ని గడపాలని, క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. జోహార్ ఖాన్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో మానసిక,శారీరక వికాసానికి క్రమం తప్పకుండా వార్షిక క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎంఈఓ వార్షిక క్రీడా పోటీలను ముగిస్తున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఎంత ఉత్సాహంగా క్రీడా పోటీలలో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐ.బి పండా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందాలి-జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

### 169 అర్జీలు స్వీకరణ

**శ్రీకాకుళం: డిశంబరు 8 (అక్షర కృష్ణ)**
అర్జీదారులు అధికారులు ఇచ్చే సమాధానం పై సంతృప్తి చెందేలా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలకు సంబంధించి వివిధ శాఖల169 అర్జీలు స్వీకరించారు. అర్జీల స్వీకరణలో డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, ఇన్ చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తి, పలాస ఎయిర్ పోర్ట్ ప్రత్యేక అధికారి ఎం. వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం నేరం. బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుంది. అందువల్ల, నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను... బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తాను. నా కుటుంబం, నా పరిసరాలు, నా గ్రామం, సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా చూస్తాను. బాల్య వివాహం జరగడానికి చేసిన ఏ ప్రయత్నాన్నైనా పంచాయతీ, ప్రభుత్వ అధికారులకు తెలియపరుస్తాను. బాలల విద్య, భద్రత కోసం నా గళాన్ని వినిపిస్తాను, బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇస్తాననే ప్రతిజ్ఞ చేశారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోస్టర్ ఆవిష్కరించారు.

# వర్మీ కంపోస్టు తయారు చేసే విధానం....

**టెక్కలి డిసెంబర్ 8 (అక్షర కృష్ణ)**

1. వర్షము మరియు సూర్యరశ్మి నుంచి రక్షణగా 6 మీటర్ల పొడవు, ఐదు మీటర్ల వెడల్పు, రెండు మీటర్ల ఎత్తులో తాటి ఆకులతో గాని గడ్డితో గాని షెడ్ వేయాలి. ఈ షెడ్డు ఉత్తర దక్షిణ దిశలకు ఉండేటట్లు వేసినట్లయితే పగటిపూట షెడ్డులోకి సూర్యరశ్మి రాకుండా కాపాడుకోవచ్చును.
2. షడ్డు క్రింద ఒక మీటర్ వెడల్పు 5 మీటర్లు పొడవు 50 సెంటీమీటర్లు ఎత్తు 15 సెంటీమీటర్లు మందంగల మూడు కుండీలను(pits)నిర్మించాలి.
3.కుండీ అడుగున ఐదు సెంటీమీటర్ల మందంలో పగిలిన ఇటుక ముక్కలను దిమ్మేస చేసి పలుచగా నీళ్లు చల్లాలి.
4. ఎండిన ఆకులు, చెరుకు, చెత్త గడ్డి, కొబ్బరి పీచు, ఇంట్లో వ్యర్థ పదార్థాలు, ఒక కుప్ప గా పోసి ముందుగా వేరేచోట మూడు వారాలు కుళ్ళించాలి.
5.కుళ్ళిన చెత్తను 15 సెంటీమీటర్లు మందంలో కుండి లో వేయాలి.
6. రెండవ పొర గా చివికిన పశువుల గెత్త ము గాని, బయోగ్యాస్ పేడ గాని 15 సెంటీమీటర్ల మందంలో వేయాలి. దానిపై నీళ్లు చిలకరించి 48 గంటలు ఉండనివ్వాలి.
7.1 చదరపు మీటర్ 1 కి వెయ్యి వాన పాములు చొప్పున బెడ్ గా ఉంచినట్లయితే అవి బెడ్ లోపలికి వెళ్తాయి. వాటి మీద తేలికైన వ్యర్థ పదార్థాలు చెత్త 20 సెంటీమీటర్లు మందంలో వేయాలి పైన పలుచని గోని కప్పాలి.
8. గోనెపైన రోజు నీళ్లు చిలకరిస్తూ తే మ గా ఉండేటట్లు చూడాలి. బెడ్లు ఎప్పుడూ తడి ఆరిపోకుండా చూడాలి.
9.30 రోజుల తర్వాత బెడ్లోని పదార్థాన్ని తిరగేయాలి.
10. 60-70 రోజులలో చక్కని ఎరువు తయారవుతుంది.
11. వానపాముల సంఖ్య బాగా పెరిగి ఎరువు తొందరగా తయారవ్వాలంటే పేడ ఎక్కువగా వాడాలి. ప్రతిరోజు నీళ్ళు చిలకరించేటప్పుడు కొద్దిగా పేడ కలపటం మంచిది.

### వర్మీ కంపోస్టు ఎరువు తయారైనట్లు తెలుసుకోవడం ఎలా?

1. ఎక్కువ వాన పాములు పైకి వచ్చి గోని సంచి అడుగు న అంటుకొని ఉంటాయి.
2 తయారైన ఎరువు నల్లగా ఉంటుంది.
3.ఎరువు చాలా తేలిగ్గా ఉంటుంది.
4. ఎటువంటి చెడు వాసన రాదు.
5.ఎరువును గోపురంలా కుప్పలు పెడితే వానపాములు అడుగుకు చేరుతాయి. 6. తర్వాత రెండు రోజులు నీళ్లు చల్లడం ఆపాలి.
7.ఎరువు ను జల్లెడ పట్టిస్తే వానపాములు పైకి మిగులుతాయి. ఏఏ పైకి మిగిలిన వానపాములను మరలా కొత్త కుండీలో వేసుకోవాలి.

### వర్మీ కంపోస్ట్ తయారీలో పాటించాల్సిన మెలకువలు

1.కంపోస్ట్ కుండీ వెడల్పు ఒక మీటర్కు మించరాదు.
2.కంపోస్టు కుండి అడుగున సిమెంట్తో ప్లాస్టింగ్ చేయరాదు.
3.షెడ్ను తూర్పు , పడమర దిశలుగా వేయరాదు.
4.వర్మీ కంపోస్ట్ కుండి నిండేటప్పుడు దానిలో గాజు పెంకులు, రబ్బర్ సామానులు, ప్లాస్టిక్ సామాన్లు, బ్లేడ్లు, రేకు డబ్బాలు, ఇనుప వస్తువులు మొదలైనవి ఉండకూడదు.
5 కంపోస్ట్ బెడ్లో ఎల్లప్పుడూ తేమ ఆరకుండా చూడాలి.
6.ఎలుకలు, తొండలు, చీమలు మొదలైన వాటి నుంచి రక్షణ కల్పించాలి. జల్లెడలను మెస్సులను కప్పి ఉంచాలి.
7. తేమ తొందరగా ఆరకుండా ఉండడానికి మరియు సహజ శత్రువుల బారి నుండి కాపాడడానికి పాత గోతం పట్టాలు కప్పి ఉంచాలి.
8. వ్యర్థ పదార్థాలు గానీ పేడ గాని రెండు నుంచి మూడు వారాలు పాక్షికంగా కుళ్లబెట్టాలి. 9. బెడ్లపై పై ప్రతిరోజు తప్పని సరిగా నీరు చల్లాలి.
10.తయారైన వర్మి కంపోస్టు ను సంచులలో నిల్వ చేసుకుని చల్లని ప్రదేశంలో ఉంచాలి. 11. ఈ కంపోస్టును మనం ఒక సంవత్సరం వరకు నిల్వ చేసుకొనవచ్చును. పొలం చల్లే వరకు తేమ ఆరకుండా ఉండేటట్టు చూడాలి. వర్మీ కంపోస్టు ఎండిపోతే దానిలో ఉండే భాస్వరాన్ని కలిగించగలిగే సూక్ష్మజీవులు,భూమికి మొక్కలకు ఉపయోగపడే అనేక సూక్ష్మజీవులు చనిపోతాయి.
12. భూమిలో తే మ ఉన్నప్పుడు మాత్రమే ఈ ఎరువు వెయ్యాలి.



మురపాలా.రామారావు అగ్రికల్చరల్ ఆఫీసర్ (రిటడ్.), ఫార్మర్స్ ట్రైనింగ్ సెంటర్, శ్రీకాకుళం, ప్రిన్సిపాల్, (రిటడ్.) రీజినల్ హార్టికల్చర్ ట్రైనింగ్ సెంటర్, శ్రీకాకుళం.

# "విష్ణుమూర్తి ఎన్ని సార్లు మోహినీ అవతారం తీసుకున్నారో తెలుసా..!!" -మధురెడ్డి

**టెక్కలి డిసెంబరు 8 (అక్షర కృష్ణ)**

శ్రీకాకుళం జిల్లా గార మండలం సాలిహుండం శ్రీశ్రీశ్రీ కాళియ మర్దన వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్త సుగ్గు.మధురెడ్డి (అక్షర కృష్ణ) పత్రికతో విష్ణుమూర్తి మోహిని అవతారం గురించి ఇలా తెలియపరుస్తూ! "శక్తి రూపం తీసుకోవడం విష్ణుమూర్తికి ఎంత ఇష్టమో ఏమో కానీ మనకు మన పురాణాలలో విష్ణుమూర్తి యొక్క మోహినీ అవతారాలు పలు సందర్భాల్లో కనబడుతుంది. నారాయణ-నారాయణి రెండు రూపాలలో కనబడుతున్న ఒకే పరబ్రహ్మం అని ఇతఃపూర్వం ఎన్నో సార్లు చెప్పుకున్నాము. ఇప్పుడు వివిధ పురాణాలలో (పద్మపురాణం, భాగవతం, బ్రహ్మాండపురాణం, లింగ పురాణం, గణేశపురాణం, స్కాందం) ఆయన తన నారాయణి స్వరూపమైన మోహిని అవతారాలు ఎక్కడ తీసుకున్నారో చూద్దాము."



"1.మొట్టమొదట మోహినీ అవతారం ప్రస్తావన క్షీరసాగర మథనం అనంతరం దైత్యగణ మోసాన్ని నివారించడానికి దేవతలకు న్యాయం చెయ్యడానికి స్వామి ఒకే సమయంలో ఆ మందర పర్వతాన్ని మోస్తున్న కూర్మంగా, ఆ మథనఫలితాన్ని అనుగ్రహిస్తున్న ధన్వంతరిగా, దేవతలకు అమృతం పంచుతున్న మోహినిగా నాటక రచన చేసారు. శిష్ట రక్షణ, దుష్ట శిక్షణ మోహినిగా నిలబడి రాక్షసులను మరులు గొలుపుతూ దేవతలకు ఆ ఫలాలను అందించారు."

"2.ఈశ్వరుడు ఆ సాగరమథన సమయంలో వచ్చిన విషాన్ని తన గరళంలో దాచుకుని లోకాలను రక్షించిన తరువాత దేవతలందరూ స్వామి యొక్క మోహినీ అందచందాలను పొగిడితే తన బావగారి వైకుంఠంకు వెళ్లి తనకు ఆ అవతార దర్శనాన్ని ఇమ్మని అడుగగా శివుని కోసం మరల మరొక్కసారి మొహిని అవతారం తీసుకుని పార్వతీదేవి మరొక రూపం ఆయనకు దర్శింపచేసారు."

"3.ఒకానొక సమయంలో ఋషులు అహంకారంతో తాము ధర్మాన్ని అనుష్టిస్తున్న కారణంగా దేవతలకు హవిస్సులు అవసరం లేదు, తాము అరిషడ్వర్గాలను జయించాము కాబట్టి తామే స్వతంత్రులమని ప్రకటించుకుని అనుష్టానాలు మానేస్తే వారికి సత్యం బోధపరచడానికి శివుడు సుందరుని రూపంలో ఋషి పత్నుల ముందు, అదే సమయానికి విష్ణువు మోహినీ అవతారంలో ఋషుల ముందు నడయాడి వారిని మోహంలో ముంచి తద్వారా తమ తప్పులు తెలుసుకునేలా చేసి మరల ధర్మానుష్టానం చేసేవిధంగా బోధించి వచ్చారు. చిదంబరంలో నటరాజేశ్వరుని చరితం దీనికి అనుసంధానించి చెబుతారు."

"4.ఒకసారి భస్మాసురునికి ఎవరి తలపైన చేయి పెడితే వారు భస్మం అవుతారన్న విపరీతమైన వరాన్ని అనుగ్రహించిన శివుని వెంటాడుతాడు ఆ రాక్షసుడు. తానిచ్చిన వరం మర్యాద నిలపాలి కావున లీలావినోదంగా శివుడు అతడినుండి పారిపోతున్నట్టు నటించగా తనకు అభేదమైన విష్ణువు ఆ మూర? అసురుని మోహింప చెయ్యడానికి మోహిని అవతారం స్వీకరించి అతడి తలమీదే అతని చెయ్యి పెట్టుకుని భస్మమైపోయేట్టు చేస్తాడు."

"5. అంతగా ప్రాచుర్యం పొందని మరొక కథ గణేశపురాణంలో ఉంది. సూర్యుని అనుగ్రహంతో విరోచనుడు అజేయమైన ఒక మాయా కిరీటం సంపాదిస్తాడు. దాని వలన అతడు లోక కంటకునిగా మారి స్వర్గాన్ని ఆక్రమించి అల్లకల్లోలం సృష్టించగా మోహినీ అవతారంలో అతడిని మొహంలో ముంచి ఆ కిరీటం వాడులుకునేలా ప్రేరేపించి సుదర్శనానికి బలి ఇస్తాడు ఆ స్తితికారకుడు."

"6. ఇరావంతుడు (తమిళంలో అరవన్) అని అర్జునుని కుమారుని దగ్గర మూడు అజేయమైన బాణాల ద్వారా ఎవరినైనా ఓడించగలిగిన శక్తి సాధిస్తే అతడి బ్రహ్మచర్యాన్ని, విపరీతంగా పెరిగిన తేజస్సును ఒజస్సుగా నీరు కార్చడానికి శ్రీకృష్ణుడు తన ఒకానొక అంశగా మోహినిని సృష్టించి తద్వారా అతడిని అచిరకాలంలో నిరోధిస్తాడు అని స్థలపురాణం."

"ఇక హర మోహినీ కలయిక వలన హరిహరపుత్రుడు(ధర్మశాస్త) ఉద్భవించారని కొన్ని పురాణాలు ఘోషిస్తే, కొన్ని తమిళ పురాణాలలో అక్కడ అయ్యనార్ అవతరించారని, అగ్ని పురాణం ప్రకారం హనుమంతుడు ఉద్భవించారని, లింగపురాణం ప్రకారం ఉమయంగనగా విష్ణువు శివుని పుత్రుడైన స్కంధునికి పుట్టుక కలిగించినట్టు చెబుతాయి. కొన్ని కథలు కల్పభేదాలుగా కనిపిస్తాయి. కొన్ని మరొక దానితో విభేదించినట్టు కనబడతాయి కానీ ఇందులో ఉన్న ఒక ధర్మసూక్ష్మం నారాయణ నారాయణి అభేదం. శివ-శక్తి అభేదం, హరి హర అభేదం. వివిధ రూపాలలో కనబడినా ఉన్న ఒక్క పరబ్రహ్మం వివిధ ఆకారాలలో ఆ విధినిర్వహణ చేస్తున్నా ఒకొక్క కార్యాన్ని చక్కబెట్టడానికి కొన్ని శక్తుల కలయిక చెయ్యాలి కాబట్టి ఇటువంటి లీలలు చేస్తారు. నమ్మినవాడికి నమ్మినంత మహాదేవా!"

"వీటిని గుర్తు చేస్తూ మన కలియుగ నాయకుడైన వేంకటేశుని బ్రహ్మోత్సవాలలో ఐదవ రోజున మోహినీ అవతారంలో మనల్ని అనుగ్రహిస్తూ ఉంటారు."

# ఇచ్ఛాపురం నియోజకవర్గ స్థాయి అంతర పాఠశాలల క్రీడాపోటీ కార్యక్రమం: రాష్ట్ర విప్, ఎమ్మెల్యే డాక్టర్ అశోక్ బాబు.



**ఇచ్ఛాపురం : డిసెంబర్ 8 (అక్షర కృష్ణ)**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందని చదువులతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలని ప్రభుత్వ విప్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ సురంగి రాజా మైదానంలో సోమవారం 76వ నియోజకవర్గ స్థాయి అంతర పాఠశాలల క్రీడా పోటీలు ఉల్లాసంగా ఉత్సాహంగా ప్రారంభ మయ్యాయి. ఎమ్మెల్యే, డి.డీఈఓ జాతీయజెండా క్రీడా జెండాలను ఆవిష్కరించి క్రీడాకారులుకు సెల్యూటీ చేస్తూ నియోజకవర్గ స్థాయి పాఠశాలల క్రీడల పోటీలను ఎమ్మెల్యే క్రీడా జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ అశోక్ మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ క్రీడల్లో విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే విదంగా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని అన్నారు. క్రీడల కోసం ఎటువంటి సహకారం కావాలన్నా సంప్రదించాలని తెలి పారు. క్రీడల్లో రాణించిన వారు ఎంతోమంది ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని అన్నారు. ప్రస్తుతం క్రీడల్లో మగపిల్లలకు దీటుగా ఆడపిల్లలు బాగా రాణిస్తున్నారని అన్నారు. క్రీడల్లో విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇచ్చి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని వ్యాయామ ఉపాధ్యాయులకు సూచించారు. గతంలో సురంగిరాజా మైదానానికి రూ2కోట్లు నిధులు మంజూరు చేసింది టీడీపీ ప్రభుత్వమే. అయితే అప్పుడు ఉన్న కొన్ని సమస్యలు వలన పనులు సగంలో నిలిచిపోయాయని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చదువులతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ఈ మధ్య సురంగి రాజా మైదానాన్ని పరిశీలించి ప్రపోజర్స్ సేపు పంపించటం జరిగిందని అతి త్వరలో సెంక్షన్ తీసుకొచ్చి క్రీడాకారులకు అనుకూలంగా ఉండేటట్లు మైదానాన్ని అత్యంత సుందరంగా తీర్చుదిద్దుతామని అన్నారు. విధ్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక ఈ కార్యక్రమాలు, మండపల్లి పాఠశాల విద్యార్థులు సూర్య నమస్కారం, యోగా విన్యాసాలు ప్రదర్శించారు, విద్యార్థుల కోలాట ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని. అనంతరం విప్ షాట్ పుట్ క్రీడలో భాగంగా షాట్ పుట్ దూరంగా విసిరి అందర్ని ఆశ్చర్యపరిచి క్రీడాపోటీలను ప్రారం -భించారు. ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాల నుంచి 750మంది విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. బాలికలకు ఖబాడి, ఖోఖో, వాలీబాల్,బ్యాడ్మింటన్, బాల్బ్యాడెంటన్, టెన్నికాయిట్, బాలురుకు రన్నింగ్, షాట్పుట్, లాంగ్జింప్, హైజంప్, డిస్క్, జావిలెన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ కొండా శంకర్రెడ్డి, జనసేన ఇంచార్జ్ దాసరిరాజు, డిప్యూటీ డీఈ విలయమ్స్, తాహశీల్దార్ ఎన్ వెంకటరావు, ఎంపీడీఓ ప్రభాకరరావు, ఎంఈఓ-1 కె అప్పారావు, ఎంఈఓ-2 ఎస్ విశ్వనాథం, ఏఎంసీ చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, పీఏసీఎస్ అధ్యక్షులు పెదిని బాబీ, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పత్రి తవిటయ్య, నందిగాం కోటి, పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ వార్డెన్ లకు జీతాలు విడుదల చేయాలి - బిద్దే భాను ప్రకాష్ డిమాండ్

" సమయానికి జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్న హాస్టల్ వార్డెన్లు...

ఒకటి రెండు తేదీల్లో హాస్టల్ వార్డెన్ లకు జీతాలు ఇవ్వాలి

" దళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్

**అన్నమయ్య జిల్లా పీలేరు డిసెంబర్ 8 (అక్షర కృష్ణ)**

హాస్టల్ వార్డెన్ లకు సమయానికి జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్ డి.బి.ఎస్.ఎఫ్ ఉమ్మడి చిత్తూరు జిల్లాలా అధ్యక్షుడు బద్దె భాను ప్రకాష్ ఒక ప్రకటనలో తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ బీసీ వెల్ఫేర్ వార్డెన్లు సమయానికి జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు, ప్రతి వార్డెన్ ఒకటో తేదీ నుండి 5వ తేదీ వరకు ఈ ఎం ఐ లు పెట్టుకోవడం వల్ల జీతాలు పడకపోవడంతో వారు తీసుకున్న లోన్లు పరంగా చెక్ బౌన్స్ అదేవిధంగా విద్యార్థులకి అవుతున్నాయని వారన్నారు, ఒకపక్క బీసీ వెల్ఫేర్ సోషల్ వెల్ఫేర్ ఐదు ఆరు నెలల నుండి బిల్లులు రాక అవస్థలు గురవుతూ అప్పులు తెచ్చి విద్యార్థులకు అన్నం పెడుతున్నారని ఏదో జీతం వస్తే కొద్దిగా ఇబ్బందులు తగ్గుతాయని ఉద్దేశంతో ఎదురు చూస్తూ ఉంటే 8వ తేదీ గడుస్తున్న ఇంతవరకు జీతాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి హాస్టల్ వార్డులకి తక్షణమే జీతాలు అందించాలని అధికారులు కోరుచున్నది. దళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు బద్దె.

# బౌద్ధ మతంలో ఒక ముఖ్యమైన పండగ బోధి దినోత్సవం

## ప్రపంచమంతటా అహింస మరియు జ్ఞాన దీపాన్ని వెలిగించిన బుద్ధ భగవానుడు జ్ఞానోదయం పొందిన పవిత్ర దినం భోది దినోత్సవం - తులసీదాస్ రెడ్డి




**ఇచ్ఛాపురం డిసెంబర్ 8 (అక్షర కృష్ణ)**

బోధి దినోత్సవం అనేది బౌద్ధమతంలో ఒక ముఖ్యమైన పండుగ, ఇది గౌతమ బుద్ధుని జ్ఞానోదయాన్ని జరుపుకుంటుంది. ఈ రోజున, బుద్ధుడు బోధి వృక్షం క్రింద ధ్యానం చేసి, జీవిత పరమార్థాన్ని కనుగొన్నారు.

**బోధి దినోత్సవం ప్రత్యేకత:**
- బౌద్ధమతంలో అత్యంత ముఖ్యమైన పండుగలలో ఒకటి.
- గౌతమ బుద్ధుని జ్ఞానోదయాన్ని జరుపుకుంటారు.
- ఈ రోజున, బౌద్ధులు బోధి వృక్షాన్ని పూజిస్తారు, ధ్యానం చేస్తారు, మరియు అంజూరపు చెట్టును బోధి వృక్షంలా అలంకరిస్తారు.

**బోధి దినోత్సవం ఎలా జరుపుకుంటారు?**
- బౌద్ధులు బోధి వృక్షాన్ని పూజిస్తారు.
- ధ్యానం చేస్తారు.
- అంజూరపు చెట్టును బోధి వృక్షంలా అలంకరిస్తారు.
- సన్యాసులు ప్రత్యేక పూజలు చేస్తారు.

బోధి దినోత్సవం డిసెంబర్ 8న జరుపుకుంటారు. అంటూ తెలిపారు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం స్థానిక స్వర్ణ భారతి విద్యాసంస్థల చైర్మన్ చాట్ల.తులసీదాస్ రెడ్డి.

# ట్రాఫిక్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటా

## అక్రమార్కుల ఆట కట్టిస్తా.



**పలాస: డిసెంబర్ 8 ( (అక్షర కృష్ణ) )**

కాశీబుగ్గ లో శాంతి భద్రత పై నిఘా వేసి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని తాజాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సి.ఐ వై. రామక్రిష్ణ తెలిపారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ లో ట్రాఫిక్ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. ముఖ్యంగా గంజాయి అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. స్థానికులు శాంతి భద్రతల కోసం పోలీసులకు సహకరించాలన్నారు.

# ఎలైట్ క్రికెట్ లీగ్ రాష్ట్ర యువ క్రీడాకారులకు చక్కని వేదిక క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**విజయవాడ, డిసెంబర్ 08, (అక్షర కృష్ణ).**

ఎలైట్ క్రికెట్ లీగ్ జెర్సీ పోస్టర్ ఆవిష్కరణ చేసిన రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎలైట్ క్రికెట్ లీగ్ నిర్వహణలో భాగంగా జెర్సీ & పోస్టర్ను మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఘనంగా ఆవిష్కరించారు విశాఖపట్నం లోని ACA-VDCA క్రికెట్ స్టేడియంలో జరగనున్న ఈ లీగ్ను రాష్ట్రంలో క్రీడా అభివృద్ధికి మైలురాయిగా మంత్రి అభివర్ణించారు రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నదని యువతకు క్రికెట్ సహా అన్ని క్రీడా రంగాల్లో అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎలైట్ క్రికెట్ లీగ్ రాష్ట్ర యువ క్రీడాకారులకు మంచిప్లాట్ఫారంగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చైర్మన్ చామల భాను చంద్ర రెడ్డి డైరెక్టర్ రవీంద్ర రెడ్డి M. సుధీర్ E. విజయ్ రెడ్డి శివారెడ్డి నరేష్ రెడ్డి సాయి.

# నేరగాళ్ల పై 'నింగి' కన్ను అన్నమయ్య జిల్లాలో డ్రోన్ల నిఘా ఉధృతం..



**రాయచోటి, డిసెంబర్ 08, (అక్షర కృష్ణ)**

అన్నమయ్య జిల్లా పొలిమేరల్లో నేరగాళ్ల ఆటలు సాగవు. అంధకారంలో అసాంఘిక పనులు చేసేవారికి, చట్టాన్ని అతిక్రమించే వారికి ఊపిరాడకుండా చేసేందుకు జిల్లా పోలీస్ శాఖ 'డిజిటల్ కన్ను' తెరిచింది. లిజిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వినూత్న ఆలోచనతో, ఇప్పుడు నింగి నుంచి డ్రోన్లు నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి.

### నింగి నుంచి నిశిత పరిశీలన..

శివారు ప్రాంతాల్లో పాడుబడిన ఇళ్లు, నిర్మానుష్య ప్రదేశాలే అడ్డాగా చేసుకుని సాగే గంజాయి విక్రయాలు, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు ఈ 'నింగి కన్ను' అడ్డుకట్ట వేయనుంది. ఎక్కడో రహస్యంగా పేకాట ఆడుతున్నా, కోడి పందాలు ఆడుతున్నా, బహిరంగంగా మద్యం సేవించినా.. కిలోమీటర్ల ఎత్తులో ఎగిరే డ్రోన్ కెమెరాలు నిముషాల్లో వారిని కెమెరాల్లో బంధించి పోలీసులకు ఆధారాలు చేరవేస్తాయి.

### ట్రాఫిక్ నియమాలకు దొరికితే భారీ మూల్యం!

కేవలం నేరాలే కాదు, రోడ్డుపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరించేవారు కూడా ఈ కెమెరాల నుండి తప్పించుకోలేరు. అతి వేగంతో దూసుకుపోవడం, డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడటం, త్రిబుల్ రైడింగ్ చేయడం వంటి ఉల్లంఘనలను డ్రోన్లు చిత్రీకరిస్తాయి. మీరు చూసుకోకపోయినా, పైన డ్రోన్ మిమ్మల్ని గమనిస్తూనే ఉంటుంది! తక్షణం చలాన్లు వేయడం జరుగుతుంది.

"ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యత. సాంకేతికతను ఆయుధంగా మలచుకున్నాం. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. ప్రతి అడుగులో మా నిఘా ఉంటుంది." అని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి హెచ్చరించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PAGADALA NAGESWARA RAO, PRINTED AT AKSHARAKRISHNA PRINTERS
H.NO. 5-74, GANGIREDDYPALEM, BELLAMKONDA, GUNTUR, ANDHRA PRADESH -522411., ANDHRA PRADESH, PUBLISHED AT SRI SAI BALAJI RESIDENCY, 3RD FLOOR, FLAT NO.302, NEAR GANGANNAMMATEMPLE, GOLLAPUDI, VIJAYAWADA, KRISHNA DIST-521225, ANDHRA PRADESH, EDITOR : PAGADALA NAGESWARA RAO, CELL : 9491212100